క్లుప్తంగా

ఎస్ఆర్ఆర్ కళాశాలకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేత



మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎస్ఆర్ ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శుక్రవారం మాచవరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ. 30 వేల విలువైన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మికి అందజేశారు. ప్రిన్సిపాల్ భాగ్య లక్ష్మి మాట్లాడుతూ కళాశాలకు 15 సీలింగ్ ఫ్యాన్లు, 20 ట్యూబ్‌లైట్లు అందజేయడం అభి నందనీయమన్నారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులు సుబ్బారావు, నాగరాజు, పీఆర్‌కే రెడ్డి మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యా ర్థులుగా కాలేజీ అభివృద్ధికి సహకరిస్తామ న్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు పాల్గొన్నారు.

అలరించిన సంగీతోత్సవాలు



విజయవాడ కల్చరల్: సంగీత సద్గురువులు సుసర్లదక్షిణామూర్తి, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు ఆరాధనా సంగీతోత్సవాల సంద ర్భంగా దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రం లో నిర్వహిస్తున్న సంగీత కార్యక్రమాలు భావరస గంగా ప్రవాహంలా సాగుతున్నాయి. చెంగల్వల రంజని గాత్రంతో శుక్రవారం కార్య క్రమాలు ప్రారంభమయ్యాయి. రాగంపూడి అమూల్య, హేమాద్రి చంద్రకాంత్, బీవీ దుర్గా భవాని, ద్రోణేంద్రఫణికుమార్, ఆకాశవాణి నిలయ విద్వాంసురాలు బీవీ దుర్గాభవాని వాగ్గేయకారుల కీర్తనలను ఆలపించారు. కార్యక్రమంలో వాయిద్య సంగీత కళాకారులు సద్గురు చరణ్, పెరవలి నందకుమార్, గజ్జెల సతీష్‌బాబు, జగన్మోహిని పాల్గొన్నారు. నిర్వా హకుడు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ 25వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సంగీత ఉత్సవాలు జరుగుతాయని ఉదయం పంచరత్న కీర్తనల గోష్టిగానం ఉంటుందని తెలిపారు.

ఆటలతో ఆరోగ్యం



పాయకాపురం(విజయవాడరూరల్): ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఒలింపిక్ దినోత్సవం పురస్కరించుకొని శ్రీశారద కరాటే స్కూల్ కోచ్ బల్లం కిషోర్ ఆధ్వర్యాన శుక్రవారం శాంతి నగర్లో కోచ్‌లు, క్రీడాకారులకు సన్మానం చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా బాడీబిల్డింగ్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి అశోక్, అధ్యక్షులు బత్తుల మనోహర్, ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎండీ సైఫుల్లా, హనుమాన్ బలోపాసన కేంద్రం కోచ్ బెహర్ బాలాజీ, నేష నల్ స్విమ్మింగ్‌లో ప్రతిభ కనబర్చిన తాడికొం డ షణ్ముఖ రాఘవ, స్విమ్మింగ్ కాంపిటేషన్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన తాడికొండ కేదార్‌నాథ్ లకే శారద కరాటే స్కూల్, క్రీడాకారుల సమ క్షంలో మెమొంటోలు అందచేసి సన్మానిం చారు. తోట శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం జగ న్‌మోహన్‌రెడ్డి పాలనలో క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. నాలుగేళ్లలో క్రీడారం గంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు పి.రా జశేఖర్, వైఎస్సార్ సీపీ నేతలు అన్నపురెడ్డి రామిరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వారాహిదేవికి ప్రత్యేక పూజలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): పాలప్రా జెక్టు సమీపంలోని లలితాంబికా పీఠంలో వారాహిదేవి నవరాత్రులు వైభవంగా జరు గుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజు శుక్రవారం బృహత్ వారాహిదేవి అలంకారం లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి విశేష కుంకుమార్చన చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో హోమం జరిగింది. అమ్మవారికి పీఠాధీశ్వరి శివలీల మాతాశ్రీ పూజలు చేశారు.

కుమార్తె అదృశ్యంపై కేసు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ట్యూషన్‌కు వెళ్లిన కుమార్తె తిరిగి ఇంటికి రాలేదంటూ శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీ స్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం భరతమాత మందిరం రోడ్డు ప్రాంతానికి చెందిన ముస్లింలకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం జరిగింది. రెండో కుమార్తె ఇంటర్ మధ్యలో ఆపేసి ఇంట్లోనే ఉంటోంది. రెండు నెలల నుంచి రైతుబజారు సమీపంలోని ఉర్దూ ట్యూషన్‌కు వెళ్తోంది. బంధువులు ఇం టికి రావటంతో గత 15 రోజులుగా ట్యూష న్‌కు వెళ్లలేదు. గురువారం సాయంత్రం 6 గం టలకు ఉర్దూ ట్యూషన్‌కు వెళుతున్నానని చెప్పి బయలుదేరిన ఆమె తిరిగి ఇంటికి రాలేదు. ట్యూషన్ సెంటర్‌కు వెళ్లి అడగగా రాలేదని చెప్పారు. పలుచోట్ల వెదికినా ఫలితం లేకపోవ డంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పరుగులు

- ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- రూ. 80 లక్షల వ్యయ అంచనాతో అభివృద్ధి పనులకు భూమిపూజ



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న మల్లాది విష్ణు, స్థానిక నేతలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విమర్శకులు సైతం ప్రశంసించేలా అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొన సాగుతోందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58, 60, 63 డివిజన్ల పరిధిలో రూ. 80 లక్షల వ్యయ అంచనాతో చేపట్టిన అభివృద్ధి పనులకు డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైల జ, కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభోత్సవాలు, భూమిపూ జలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నగరం తీవ్ర నిర్లక్ష్యానికి గురైం దన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

డివిజన్ వారీగా యాక్షన్‌ప్లాన్లు

డివిజన్ల వారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని మరీ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా 58 వ డివిజన్ లో రూ. 40 లక్షలతో కర్నాటి బిల్డింగ్ రోడ్డును ప్రారం భించుకున్నామన్నారు. రాజీవ్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రూ.20 లక్షలతో రోడ్డు నిర్మాణ పను లతో పాటు వాంబేకాలనీ ఏ బ్లాక్ అపార్ట్‌మెంట్స్ వద్ద రూ. 19.97 లక్షలతో నూతన రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు వెల్లడించారు.

ఏ ముఖం పెట్టుకుని పర్యటనలు

అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రజల ముఖం చూడని గత పాలకులు.. మళ్లీ ఏముఖం పెట్టుకుని డివిజన్ పర్యటనలు చేస్తున్నారని మల్లాది విష్ణు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 58వ డివిజన్లో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడిం చారు. భరతమాత మందిరం ఏరియాలో రూ. 1.80 లక్షలతో 2.40 కి.మీ. రహదారులను నిర్మించినట్లు తెలిపారు.

వై.వి.రావు ఎస్టేట్లో రూ.4.83 కోట్లతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ పనులు శరవేగంగా జరుగుతుం డగా.. ఏడాది చివరి నాటికి పూర్తి వినియోగంలోకి తీసుకువస్తామని తెలియజేశారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంటే.. వాస్తవాలను వక్రీకరించడం పచ్చమీ డియాకు తగదని మల్లాది విష్ణు అన్నారు. 63వ డివి జన్లో 3,700 వాటర్ కనెక్షన్లు ఉన్నాయని.. ఒక్కో వ్యక్తికి సరాసరిన రోజుకు 135 లీటర్ల రక్షిత నీటిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. వీటిపై తప్పుడు కథనాలను వండివార్చడం మానుకోవాలని ఎల్లో మీడియాకు సూచించారు. పేద ప్రజలు నివసించే వాంబేకాలనీపైనా ఈ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని.. రూ. 3 కోట్లతో నిర్మించిన ప్రధాన రహదారే ఇందుకు నిదర్శనని మల్లాది విష్ణు అన్నారు. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, డీఈ(ఇంజినీరింగ్) గురునాథం, ఏఈ అరుణ్ కుమార్, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, బెవర నారాయణ, బత్తుల దుర్గారావు, పసుపులేటి యేసు, మోదుగుల గణేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కౌలు గుర్తింపు కార్డులు తీసుకోండి



కౌలు రైతుకు గుర్తింపు కార్డు అందజేస్తున్న కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ

పాయకాపురం(విజయవాడరూరల్): కౌలు రైతు రాష్ట్ర ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డులు తీసుకో వాలని 64వ డివిజన్ కార్పొరేటర్ యరగొర్ల తిరుప తమ్మ కోరారు. విలేజి కంద్రికలో శుక్రవారం రైతుభ రోసా కేంద్రం వద్ద కౌలు సాగు చేసే రైతులకు గుర్తిం పు కార్డుల పంపిణీ చేశారు. కార్పొరేటర్ తిరుప తమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొంత భూమి కల్గిన రైతులకు ఎలాంటి పథకాలను అందజేస్తోం దో కౌలు గుర్తింపు కార్డు పొందిన వారికి ఇవి వర్తిస్తా యన్నారు. పంట నమోదు,ఈ-క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి రైతుభరోసా, ఎరువులు, పురుగుమందులు, సబ్సిడీపై విత్తనాలు, ధాన్యం కొనుగోలు, పంట నష్టపరిహారం వంటి సదుపా యాలను పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కంద్రిక సొసైటీ చైర్మన్ ఎం.రవీంద్రరెడ్డి, వ్యవసా యాధికారి సురేష్, సహాయకుడు సురేష్, వీఆర్వో రజని, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

క్రీడల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాలి



ఒలింపిక్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): క్రీడల్లో ప్రావీ ణ్యం పెంపొందించుకోవాలని ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి చెప్పారు. మాచవరం ఎస్ఆర్ ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యాన శుక్రవారం అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా ర్యాలీ నిర్వ హించారు. ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఆరోగ్యం ఏర్పడుతుందని వివరించారు. చీఫ్ కోచ్ ఎస్ఏ అజీజ్, ఫుట్‌బాల్ కోచ్ ఎండీ సిరాజుద్దీన్ , కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ వి. శ్రీనివాసరావు, డాక్టర్ రాజ్యలక్ష్మి క్రీడల ప్రాముఖ్యాన్ని వివరిం చారు. అనంతరం కార్ల్‌మార్క్స్ రోడ్డులో అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమాలను వ్యాయామ విద్యా విభాగ అధిపతి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ యుగంధర్ పర్యవేక్షించారు.

శిశువుకు రక్తదానం

అవగాహన ర్యాలీ సమయంలో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న నాలుగేళ్ల చిన్నారికి రక్తం కావాలని వచ్చి అడిగారు. దీంతో కళాశాల విద్యార్థి నయాబ్ రసూల్ రక్తదానం చేశారు. దీంతో కళాశాల సిబ్బంది అతన్ని సత్కరించారు. ఏజీ కార్యాలయం లో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్‌తో పాటు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించిన విద్యార్థులు పి. మౌనిక, శ్రుతిని సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయడానికే..



27వ డివిజన్‌లో వలంటీర్లతో సమావేశం

మధురానగర్(విజయవాడసెంట్రల్): అర్హులకు సం క్షేమ పథకాలు అందజేయడానికి జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందని 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష అన్నారు. 31వ డివి జన్ ముత్యాలంపాడులో శుక్రవారం వార్డు సచివా లయం సిబ్బంది, వలంటీర్లతో సమావేశం జరిగిం ది. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ జగదీష్‌తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత వార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్లపై ఉందన్నారు. కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన వార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్లు వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి పెనుమత్స సత్యం , పట్టాభిరామరాజు తదితరులు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో..

30వ డివిజన్‌లో శుక్రవారం వార్డు సచివాలయం సిబ్బంది, వలంటీర్‌లతో అసిస్టెంట్ కమిషనర్ అనసూయ, కార్పొరేటర్ బీ హెచ్‌ఎస్‌వీ జానారెడ్డి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న జగనన్న సురక్షను విజయవంతం చేయాలని సూచిం చారు.

27వ డివిజన్‌లో..

27వ డివిజన్ 198వ వార్డు సచివాలయంలో వీఎంసీ ఈఈ శ్రీనివాసరావుతో కలిసి కార్పొరే టర్ కొండాయగుంట మల్లీశ్వరి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వివరించారు. నేతలు కె.రాము తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై వైద్య సేవలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): తమ ఆస్పత్రి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఓపీడీ సేవ లతో పాటు, అన్ని రకాల డయాగ్నోస్టిక్ పరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆపిల్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, యూరాలజిస్ట్ డాక్టర్ డి.కిర ణ్‌కుమార్ చెప్పారు. శస్త్ర చికిత్సలపై కూడా ప్రత్యేక తగ్గింపు ఉంటుందన్నారు. సూర్యారావుపేట గోవిం దరాజుల నాయుడు వీధిలోని ఆస్పత్రి ప్రాంగ ణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ యూరాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, చర్మ వ్యాధులు, జనరల్ ఫిజీషియన్ విభాగాల్లో ఏడాది పాటు సేవలు అం దించి, 7500 మంది రోగులను పరీక్షించి, 750 శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకూ అమలయ్యే రాయితీ వైద్య సేవలు పొందాలనుకునే వారు 9032606099లో సంప్రదించి అపాయింట్‌మెం ట్ పొందవచ్చునని సూచించారు. సమావేశంలో ఆస్పత్రి మరో ఎండీ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేవీ గురువర్ధన్‌కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఐహెచ్ ఎస్ కాత్యాయని, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

వితంతువులకు చీరల పంపిణీ



వితంతువులకు చీరలు పంపిణీ చేస్తున్న జయహో వాకర్స్‌క్లబ్ అధ్యక్షురాలు జయశ్రీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం పురస్కరించుకుని శుక్ర వారం జయహో వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యాన అయోధ్యనగ ర్‌లో వింతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా క్లబ్ అధ్యక్షురాలు కొల్లా జయశ్రీ మాట్లాడుతూ వితంతువులకు అండగా ఉండాల్సిన అవసరం ఉం దన్నారు. తమ వంతు బాధ్యతగా చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

1 నుంచి కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ

కృష్ణలంక(విజయవాడతూర్పు): గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో జూలై 1వ తేదీ నుంచి కం ప్యూటర్ కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నామని ఎం.బి.విజ్ఞాన కేంద్రం శిక్షణ విభాగం కన్వీనర్ యు.వి.రామరాజు శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. ట్యాలీ ఇన్ అడ్వాన్స్, ట్యాలీ ఇన్ జీఎస్టీ, ఎంఎస్ ఆఫీస్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, పవర్ బీఐ, ఇంటర్‌నెట్ కాన్సెప్ట్స్, సీ లాంగ్వేజ్, పైథాన్ కోర్సుల్లో కొత్త బ్యాచ్‌లకు శిక్షణ ప్రారంభమవుతుం దని పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30వ తేదీ లోపు 0866 2578044లో సంప్రదించి రిజిస్టర్ చేసు కోవాలని కోరారు.

మునిసిపల్ వర్కర్స్ సమావేశం

కృష్ణలంక(విజయవాడతూర్పు): దశాబ్దాల నుంచి మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న దళిత, గిరిజన, బల హీన వర్గాలకు చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజి నీరింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లా యీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహే శ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం గవర్నర్‌పే టలోని బాలోత్సవ్ భవన్‌లో ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ రం గంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మి కులు ఎవ్వరూ చేయలేని విధులు నిర్వహిస్తున్నారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కితాబు ఇచ్చారన్నారు. వారి శ్రమను ఎవరూ గుర్తించడం లేదన్నారు. కార్య క్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూష ణం, ఉపాధ్యక్షులు నాయుడు, నూకరాజు, కార్యద ర్శులు ముత్యాలరాజు, రాజు తదితరులు పాల్గొ న్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కృష్ణలంక(విజయవాడతూర్పు): మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రూపకుమారి అన్నారు. కృష్ణలంకలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగ రపాలక సంస్థ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యాన శుక్ర వారం అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వి నియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల మైదానంలో అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో చైల్డ్ సేఫ్టీ నెట్ కో ఆర్డి నేటర్ సీహెచ్ సుకన్య, ప్రోగ్రాం మేనేజర్ రాఘవకి రణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఆర్ కళాశాలకు ఎన్‌బీఏ అక్రెడిటేషన్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎంవీఆర్ కళాశాలకు ఎన్‌బీఏ అక్రెడిటే షన్ లభించినట్లు ఆ కళాశాల చైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023- 26 వరకు సివిల్, కంప్యూటర్ సైన్స్ విభా గాలకు ఎన్‌బీఏ అక్రెడిటేషన్ లభించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ప్రమా ణాలు, సాంకేతిక శిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందిచడంతో ఈ అక్రెడి టేషన్ లభించినట్లు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యు. ఏడు కొండలు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ పి.బాలకృష్ణ, కంప్యూటర్ సైన్స్ ఇం జినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ డి.శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలకు ఎన్‌బీఏ అక్రెడిటేషన్ లభించడంపై ఏఓ ముత్తవరపు శివరామకృ ష్ణ, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి.విజయకుమార్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు అయోధ్యనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్‌ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలి పివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బి.వి.సుధాకర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణపురం, అయోధ్య నగర్ మొ, రామలింగేశ్వరపేట, లోటస్ ల్యాండ్ మార్క్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'సురక్ష'

- ప్రజలకు చేరువలో 11 రకాల సర్వీసులు
- నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించాలి
- మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

భవానీపురం(విజయవాడపశ్చిమ): ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమమని వీఎం సీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలి పోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతి ష్టాత్మక కార్యక్రమం 'జగనన్న సురక్ష' అని పేర్కొ న్నారు. నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో 26వ డివిజన్ మారుతీనగర్ మసీదు వీధిలోని 28, 29, 30, 31 వార్డ్ సచివాలయాల్లో శుక్రవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి సంబంధించి సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. శనివారం నుంచి వలంటీర్లు, సచివా లయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిం చాలన్నారు. నాలుగు వారాలపాటు నిర్వహిం చనున్న క్యాంప్‌లో ఎలాంటి ఫీజు లేకుండా అర్హు లకు సర్టిఫికెట్లు అందజేయాలన్నది ప్రభుత్వం ఉదేశ మన్నారు. శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ ఏమన్నా రంటే...

- 'జగనన్న సురక్ష' కార్యక్రమం జూలై 1వ తేదీ నుంచి జరగనుంది
- నేటి నుంచి వలంటీర్లు 'జగనన్న సురక్ష' యాప్‌లో ఇంటింటి సర్వే ప్రారంభించాలి
- ప్రతి వలంటీర్ తప్పకుండా ప్రతి ఇంటి వద్ద కనీసం 10 నిముషాలు గడిపి గుణాత్మక సర్వే చేయాలి
- యాప్‌లో ఇచ్చిన ప్రశ్న పత్రాన్ని వలంటీర్ చదివి ప్రోగ్రామ్ రోజున జారీ చేయాల్సిన సర్టిఫికెట్లపై అవగాహన కల్పించాలి.
- ఎవరికైనా ఏదైనా సర్టిఫికెట్ అవసరమైతే సమ ర్పించాల్సిన సహాయక పత్రాల గురించి తెలియ చేయాలి.
- ప్రోగ్రామ్ రోజున వలంటీర్ తప్పనిసరిగా పౌరు లతోపాటు వెళ్లి అవసరమైన సర్టిఫికెట్ పొందడం లో సాయం చేయాలి.

ప్రజలకు అత్యంత చేరువలో 11 రకాల సేవలు

'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా 11 రకాల సర్వీసులను సులభంగా, ఉచితంగా తీసుకోవడానికి ప్రభుత్వం ప్రజలకు అత్యంత చేరు వలోకి తీసుకువచ్చింది. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు ఫోన్ అనుసంధానం, పంట సాగు, పంట సాగు హక్కు కార్డ్(సీసీఆర్‌సీ), రైస్ కార్డ్ షిఫ్టింగ్ ఈ క్యాంప్‌లలో ఉచితంగా అందజేస్తారన్నారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీస్ రిక్వెస్ట్‌లకు వేర్వేరు డెస్క్‌లను ఏర్పాటు చేస్తామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలియ చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ జీ సృజన, ప్రత్యేక అధికారి (ఎస్ ఎమ్ఓ) డాక్టర్ బాబు శ్రీనివాస్, సచివాలయ ఉద్యో గులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



హనుమాన్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

గుణదల(విజయవాడ తూర్పు): సీఎం జగన్‌మోహ న్‌రెడ్డి పాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే తలమానికమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపా ధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఒకటో డివిజన్ నాలుగో వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఉద్దం టి సునీతతో కలిసి ఆయన పాల్గొన్నారు. హను మాన్ నగర్‌లో 176 గృహాలను సందర్శించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు బ్రోచర్లను పంపిణీ చేయడంతో పాటు స్థానికంగా జరిగిన అభివృద్ధిని అక్కడి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. నవరత్న పథ కాలను నూటికి నూరు శాతం సక్రమంగా అమలు చేయడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మల్లాది విష్ణు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఆరా తీశారు. రైల్వే ట్రాక్ వెంట పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదే శించారు. చెత్త సేకరణ ప్రతి గడపకు వెళ్లాలని.., వాహనం వచ్చే సమయాన్ని ముందస్తుగా స్థానికు లకు తెలియజేయాలన్నారు. అలాగే లో ఓల్టేజీ సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు.

సమస్యల సత్వర పరిష్కారానికి..

ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించ డమే లక్ష్యంగా 'జగనన్న సురక్ష'పేరుతో నూతన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని మల్లాది విష్ణు తెలిపారు. 24వ తేదీ శనివారం 96 వార్డు సచివాలయాల పరిధిలో వలంటీర్లు, సచివా లయ సెక్రటరీలు, గృహ సారథులు, కన్వీనర్లు ఇం టింటికి వెళ్లి వలంటీర్ యాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

ఉనికి కోసం టీడీపీ, జనసేన ఆపసోపాలు

రాష్ట్రంలో టీడీపీ పని అయిపోయిందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు అన్నారు. ఉనికి కోసం టీడీపీ, జనసేన ఆపసోపాలు పడుతున్నాయ న్నారు. ఎవరు ఎవరితో కలిసినా 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోసారి ప్రభంజనం సృష్టించడం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఈ రామకృష్ణ, సీడీఓ జగదీశ్వరి, వైఎస్సార్ సీపీ నాయ కులు ఉద్దంటి సురేష్, కొండా మహేశ్వర్‌రెడ్డి, పిల్లి కృష్ణవేణి, బండి వేణు, కొంగితల శివ, వై.శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పది' సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

- ఎన్టీఆర్ జిల్లాలో 57 శాతం ఉత్తీర్ణత
- కృష్ణా జిల్లాలో 40.56 శాతం పాస్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పదో తరగతి అడ్వా న్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడు దలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా విద్యార్థులు 57 శాతం ఉత్తీర్ణతను సాధించగా, కృష్ణాజిల్లాలో 40.56 శాతం ఉత్తీర్ణులయ్యారు. మార్చి మాసంలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు విద్యాశాఖ ఈ నెల రెండో తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను చేపట్టింది. ఈ నెల పదో తేదీ వరకూ పరీక్షలు కొనసాగాయి. అనం తరం 13, 14 తేదీల్లో పరీక్ష పత్రాల వాల్యూయే షన్‌ను నిర్వహించారు. పరీక్ష ఫలితాలను శనివారం ఉన్నత విద్యాశాఖ ప్రకటించింది. అందులో ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి 8,477 మంది విద్యార్థులు పరీ క్షకు హాజరయ్యారు. వారిలో బాలురు 4,813 మం ది ఉండగా, బాలికలు 3,664 మంది ఉన్నారు. పరీక్ష రాసిన వారిలో 4,832 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో 2,579 మంది బాలురు, 2,253 మంది బాలికలు ఉన్నారు. ఉత్తీర్ణత 57 శాతంగా ఉంది. అం దులో బాలురు ఉతీర్ణత శాతం 53.58 ఉండగా, బాలికల ఉతీర్ణత శాతం 61.49గా ఉంది. అదేవిధం గా కృష్ణాజిల్లాకు సంబంధించి 5,880 మంది హాజర వ్వగా అందులో 3,626 మంది బాలురు, 2,254 మంది బాలికలు ఉన్నారు. ఉత్తీర్ణులైన వారు 2,385 మంది ఉండగా అందులో బాలురు 1,346 మంది, బాలికలు 1,039 మంది ఉన్నారు. ఉతీర్ణత శాతం 40.56గా ఉంది. అందులో 37.12 శాతం బాలురు, 46.10 శాతం బాలికలు ఉత్తీర్ణులైనట్లు అధికారులు ప్రకటించారు.

రీకౌంటింగ్‌కు 29 వరకూ గడువు..

ఈ నెల 29వ తేదీ లోపు విద్యార్థులు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ.500 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని విద్యాశాఖ ప్రకటించింది. అదే విధంగా విద్యార్థులు ఇంటర్మీ డియెట్‌లో చేరేందుకు ఇబ్బందులు లేకుండా నాలుగు రోజుల్లో విద్యార్థుల మార్కుల జాబితా లను వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. అలాగే త్వరలోనే విద్యార్థులు ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్లను సంబంధిత పాఠ శాలలకు పంపించనున్నట్లు అధికారులు ప్రకటిం చారు.

మహా మండపం వద్ద స్థల పరిశీలన

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గామల్లేశ్వ రస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి మహామం డపం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలన చేశారు. శుక్రవారం ఆలయ పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, ఇంజినీరింగ్ అధికారులు డీఈ రవీంద్ర, ఏఈ రాజులు మహా మండపం పరిసరాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లను నిర్మించాలని రాంబాబు అలయ అధికారులకు సూచించారు. మహా మండపం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వర్షాకాలం నేప థ్యంలో వర్షం నీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు. స్థల పరిశీలన పూర్తయిన తర్వాత మరు గుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు.